
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, జనవరి 1, ప్రభాతవార్త** రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డవలప్‌మెంట్ శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన మున్సిపల్ కమీషనర్



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది కావలి ఎమ్మెల్యే దగుమాటి నివాసానికి వెళ్లి సత్కరించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేశారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్‌రెడ్డి



సంగం జనవరి 1 ప్రభాతవార్త దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వెంగారెడ్డిపాళెం స ర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి శుక్రవారం జొన్నవాడకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం
## ఆర్‌టిసి డిఎం రాపూరు శ్రీనివాసులు



**కావలి, జనవరి1 ప్రభాతవార్త** ప్రతి శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడకు కామాక్షి తాయి సన్నిధికి కావలి ఆర్‌టిసి నుంచి ప్రత్యేకబస్సు నడుపుతున్నట్లు కావలి ఆర్‌టిసి డిఎం రాపూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు భక్తులు, ప్రజల కోరికమేరకు ఈ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కావలి ఆర్‌టిసి నుంచి శుక్రవారం సాయత్రం 6 గంటలకు కావలిలో బయలుదేరి అల్లూరు, రాజుపాళెం, బుచ్చిరెడ్డిపాళెంమీదుగా జొన్నవాడకు చేరుతుందన్నారు. భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుని దేవాలయ ప్రాంగణంలో నిద్ర చేసిన పిమ్మట ఉదయం 6 గంటలకు జొన్నవాడలో బయలుదేరి అదేమార్గంలో కావలికి ఉదయం 8 గంటలకు వస్తుందన్నారు. ఈ బస్సు కావలి, అల్లూరు ప్రాంత ప్రజలకు, భక్తులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రారంభించిన ప్రతి శనివారం ఉదయం 9 గంటలకు కొండబిట్రగుంటకు బస్సు సర్వీసును ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రజలు, భక్తులు ఆర్‌టిసిని ఆదరించి సద్వినియోగం చేసుకోవాలని డిఎం రాపూరు శ్రీనివాసులు తెలిపారు.

## ఆర్‌టిసి పారిశుధ్య కార్మికులకు వస్త్రదానం, అన్నదానం



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని కావలి ఆర్‌టిసి డిపోలో కావలి డిపో కండక్టర్స్ గ్రూప్‌ద్వారా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 40 మందికి వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. దుప్పట్లు, బిర్యాని ప్యాకెట్లు పంపిణి చేశారు. ఆర్‌టిసి డిపో గ్యారేజిలో జరిగిన ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్‌కె.ఖాజామొహిద్దీన్, డిపో క్లర్క్ బ్రహ్మారెడ్డి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, కండక్టర్స్‌గ్రూప్ అడ్మిన్లు హరిప్రసాద్, ఎస్‌డివై గని, షేక్.కాలేషా, పిపి సుబ్బారావు, పులిశెట్టి శ్రీనివాసులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 57.140 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), జనవరి1ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 57.140 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 700 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 1100 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ ద్వారా 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1225 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

# చేనేతల కల.. నెరవేరిన వేళ
## పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధుల మంజూరు



(ఫైల్‌ఫొటో)

**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** ఎంపీ వేమిరెడ్డి గారి కృషితో చేనేతలకు లబ్ధినూతన సంవత్సరం రోజు పాటూరు చేనేతలకు తీపి కబురు అందింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి కృషితో కోవూరు నియోజకవర్గం పాటూరుగుమ్మళ్లదిబ్బలో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి రూ. 76.32 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో స్థానికంగా ఉన్న 175 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. తొలి విడతగా దాదాపు 28 లక్షలు మంజూరు చేసింది.కోవూరు నియోజకవర్గంలో ఉన్న పాటూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రావ్ (SCDP)లో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఇటీవల నవంబర్ 26న ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించారు. పాటూరులో క్లస్టర్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (NHDP) కింద ఐదు కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను (SCDP) చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పించారని, అందులో పాటూరు కూడా ఒకటని తెలియజేశారు.పాటూరులో గ్రామంలో అనేక కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (SCDP) అంచనా వ్యయం రూ.76.32 లక్షలని నాడు ఎంపీ వేమిరెడ్డి.. కేంద్రమంత్రికి వివరించారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సిడిపి) ప్రతిపాదనలు అంగీకరించి నిధుల మంజూరుకు సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి.. పాటూరు గుమళ్లదిబ్బ మినీ క్లస్టర్ ఏర్పాటును నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. దాంతో పాటూరు గుమళ్లదిబ్బ గ్రామాలకు చెందిన చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లగా దీని కోసం ప్రయత్ని సున్నామని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధులు మం జూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయ నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.క్లస్టర్ ఏర్పాటుతో స్థానికంగా ఉండే చేనేతలకు ఎంతో మేలు జరుగుతుంది. క్లస్టర్ పరిధిలో ఉన్న చేనేతలకు మగ్గం సామాగ్రి అందించడంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అలాగే మగ్గం వర్క్‌లో అధునాతన విధానాలు సమకూరుస్తారు. మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న డిజైన్లపై తగిన శిక్షణ అందించి వారికి నేర్పిస్తారు. ఎవరైనా చేనేత వ్యక్తిగతంగా సొంత స్థలం ఉండి రూమ్ ఏర్పాటు చేయాలని భావిస్తే అందుకు తగ్గనిధులు సమకూరుస్తారు. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి విలువ ఉండేలా కృషి చేస్తారు. చేనేతలను అన్నివిధాలా ఆదుకునేందుకు,వారికిఅండగా తగిన ప్రోత్సాహం అందిస్తారు

# విద్యార్థులకు వస్తువులను అందజేయండి



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పూలమాలలు, పుష్పగుచ్చాలు అవసరం లేదని గిరిజనులైన పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వస్తువులు అందజేయవచ్చని తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ శాసనమండలి సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైతం చంద్రమోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు, చీరలను అందజేశారు. పలువురు బొకేలు, శాలువాలు, పూలమాలలు తెచ్చినప్పటికి ఎక్కువ శాతం మంది గిరిజనులు, పేదలు విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రి అందజేయడంపై సోమిరెడ్డి అభినందనలు వ్యక్తం చేశారు. వచ్చిన సామాగ్రిని విద్యార్థులకు ఆయన అనుచరులకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మీ అందరి కష్టార్జితం తనను ఎమ్మెల్యేగా చేసింది..!



**అభివృద్ధి ప్రదాతగా పేరు తెచ్చుకుంటా..!!**

**కావలిని కాపుకాస్తా..!!!**

ఉత్తేజభరితంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగుమాటి



ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

**కావలి, జనవరి1 ప్రభాతవార్త** మీ అందరి కష్టా ర్జితం తనను ఎమ్మెల్యేగా చేసింది, అభివృద్ధి ప్రదాతగా పేరుతెచ్చుకుంటానే తప్ప.. అవినీతిపరుడు కాదనేవిధంగా మీరందరూ తల ఎత్తుకునేలా నడుస్తానన్నారు. నూతన సంవత్సరంరోజున అశేష జనవాహిని మధ్య ప్రమాణంచేసి చెబుతున్నానన్నారు. కావలిని కాపుకాస్తానని ఎమ్మెల్యే దగుమాటి హామీ ఇచ్చారు. కావలి పట్టణ ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి ముఖ్య అతిథిగా పాల్గొని భారీకేక్‌ను కట్‌చేశారు. పెద్ద గజమాలతో అభిమానులు ఎమ్మెల్యే దగుమాటిని ఘనంగా సత్కరించారు. అశేష జనవాహినినుద్దేశించి ఎమ్మెల్యే దగుమాటి అనర్గళంగా మాట్లాడుతూ అందరిచేత చప్పట్లవర్షం కురిపించారు. మీరు పడ్డ కష్టాన్ని వమ్ముచేయకుండా మంచి ఎమ్మెల్యేగా కొనసాగుతానన్నారు. అవినీతికి తావులేకుండా పాలనసాగిస్తానన్నారు. తన తల్లిదండ్రులు ఇచ్చిన బలం, తన గురువు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పదవి తనకు శిరోధార్యమన్నారు. కావలి ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలన్నారు. తాను కావలికి కాపుకాస్తనన్నారు. నా మాటే శాశనం.. అని ఉత్తేజ భరితంగా మాట్లాడారు. రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు అందరూ ప్రశాంతంగా పయనించాలన్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లు కావలిని కనకపట్నం చేస్తానని హామీ ఇచ్చారు. నా గురువు చంద్రబాబునాయుడు ఆశీశ్శులతో కావలిని కనకపట్నం చేస్తానన్నారు. "మీరేసిన ఓటు" ఒక అవినీతి పరుడికివేయలా.. ఒక దుర్మార్గుడికి వేయలా.. ఒక రౌడీకి వేయలా.. ఒక దోపిడిదారుడికి వేయలా, కావలికి కాపుకాసే మంచి నాయకుడికి ఓటువేశామన్న భావన కల్పిస్తా అంటూ ఉద్వేగభరితంగా తెలిపారు. ఎన్నికలపుడు ఎటువంటి హామీలు ఇచ్చానో అదే బాటలో నడుస్తున్నానన్నారు.

**-జనంతో కిక్కిరిసిన ఎమ్మెల్యే నివాసం...** నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా బుధవారం పెద్దఎత్తున అధికారులు, అనధికారులు, ప్రజలు, కూటమినేతలు కావలిపట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయానికి తరలివచ్చి ఎమ్మెల్యే దగుమాటిని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు,శాలువాలు,దండలు చాలావరకు నిషేధించారు. సామాన్య ప్రజలుసైతం ఎమ్మెల్యే దగుమాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి ఆనంను సన్మానించిన సూరా



**సంగం జనవరి 1 ప్రభాతవార్త సంగం** మండలం అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అద్యక్షులు ,సిద్దీపురం టిడిపినాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నూత సంవత్సరం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి కూడా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు 2025లో పాడి పంటలతో రైతులు,ప్రజల అందరు కళకళలాడుతు సంతోషంగా ఉండాలని కాంక్షించారు. దేవాదాయశాక మంత్రి ఆనం రామనారాయరెడ్డి నాయకత్వంలో ఆత్మకూరు నియోజకర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.


# కావలిలో మహిళ దారుణ హత్య

**నూతన సంవత్సరం రోజున**

**ఖంగుతున్న కావలి**



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరుజిల్లా కావలిలో వివాహిత అర్పిత బిస్వాస్ (24) దారుణహత్యకు గురైంది. నూతన సంవత్సర ప్రారంభం రోజున ఈ మహిళ దారుణ హత్యకు గురికావడంతో కావలి ఖంగుతింది. ఇంటికి సమీపంలో ఉన్న పంట కాలువలో మహిళ మృత దేహం లభించడంతో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అత్యాచారం జరిపి హత్యచేశారా..? అన్న అనుమానాల కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కావలి 1వ పట్టణ సి.ఐ ఫిరోజ్ పోలీసు సిబ్బందితో బుధవారం సంఘటన ప్రదేశానికి వెళ్లారు. అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించిఅనం తరం మీడియాతో మాట్లాడారు. కావలి పట్టణ గాయత్రినగర్‌లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్రీకాంత్ బిస్వాస్, అర్పిత బిస్వాస్ దంపతులు 15 సంవత్స రాలుగా ఓ అద్దె గృహంలో నివసిస్తున్నారన్నారు. మొలలకు మందులు పెట్టే క్లినిక్‌ను నడుపుతున్నార న్నారు. నూతన సంవత్సరం వేడుకలు ముగిసాక ఈ మహిళ హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. అర్ధ రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో వీరివద్ద ఉన్న సమీప బంధువు నౌమాన్ బిస్వాస్ మహిళ పై అత్యాచారయత్నంకు ప్రయత్నించగా ఆమె నిరాకరించడంతో హత్యచేసి పంటకాలువలో పడేసినట్లు తెలుస్తుందన్నారు. ఈ మహిళ నివాసంలో రక్తపుమరకలు చోటుచేసుకోవడంతో అత్యాచారంచేసి హత్య చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు. అనుమానిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే, దారుణ హత్యకు గురైన అర్పిత బిస్వాస్ భర్త శ్రీకాంత్ బిస్వాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకిదిగి కేసునుఛేదించడంలో నిమగ్న మయ్యారు. నూతన సంవత్సరంరోజునే ఓ మహిళ దారుణ హత్యకు గురికావడం కావలిని కుదిపేసిన ట్లయింది. హత్యకు గురైన మహిళకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. 5సంవత్సరాల అనితశ్రీబిస్వాస్, సంవతరం ఆరునెలలవయసు కలిగిన మన్నిత్‌శ్రీ బిస్వాస్‌లు ఉన్నారు.



## పశు సంరక్షణ -మానవ జీవనానికి సురక్ష





**వింజమూరు, జనవరి1,ప్రభాతవార్త:** పశు సంరక్షణ మానవ జీవనానికి సురక్ష అని పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చాకలికొండ గ్రామంలో తినార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యానిమల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈక్యాంప్‌లో గేదెలు, గొర్రెలు, మేకలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. గేదెల్లో పాల ఉత్పత్తి పెరగడానికి డీవార్మింగ్ మందులను అందించారు. గేదెలు ఎదకు వచ్చేందకు పరిక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పశువైద్య సహాయకులు నరేష్, రామాంజనేయులు , తినార్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యునిటీ ఆర్గనైజర్ రాంప్రసాద్, రమేష్, ఆదినారాయణ, గ్రామ సర్పంచ్ శుభలక్ష్మికుమారి, కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వీరనారాయణ, కలొండయ్య, చెంచురెడ్డి, బుచ్చయ్య, కృష్ణమూర్తి, రమణారెడ్డి, రైతులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెన్ కిట్లు పంపిణీ



**ఇందుకూరుపేట, జనవరి 1, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా జగదేవిపేట గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యొక్క ముగింపు సభలో బొల్లినేని రవినాయుడు, ప్రొఫెసర్ శైలజ రైతు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిచెన్ గార్డెన్ కిట్లను జగదేవిపేట గ్రామంలో ఉచితంగా కుటుంబాలలో పంపిణీ చేయడం జరిగింది.

## ఎన్‌టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నుడా చైర్మన్ విగ్రహ ఏర్పాటు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని చిల్డ్రన్ పార్కు కి సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్‌టీఎఫ్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో గిరిజన గాంధీ పద్మభూషణ్ వెన్నెల కంటి రాఘవయ్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య నుడా చైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి పంచి పట్టారు. తెలుగుదేశం యువజన విభాగం అధ్యక్షుడు గోటేటి నాగేంద్రను శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో శ్రీనివాసులురెడ్డి ఘనంగా సన్మానించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్, కోశాధికారి యాకసిరి లోక్‌సాయి, నగర అధ్యక్షులు ఏకొల్లు నాగార్జున, యువజన విభాగ కార్యదర్శి పంతగిరి శ్రీనివాసులు, చల్లంచర్ల వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో రవికుమార్ జన్మదిన వేడుకలు




**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం :** జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, చిరంజీవి యువత ముఖ్య నాయకుడు ఏలూరి రవికుమార్ జన్మదిన వేడుకలు నగరంలోని మద్రాస్ బస్టాండ్ సమీపంలో ఉన్న రెడ్ క్రాస్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ పెద్దాయన ఏటూరి రవన్న వయసుకే కానీ ఉత్సాహంలో అందరికంటే పిల్లోడే అని, మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు చిరంజీవి యువతను బుజ స్కందాలపై మోస్తూ అభియాన భారాన్ని మోస్తున్న ఏటూరి రవన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొట్టినా తిట్టినా చిరంజీవి యువతను వదిలే ప్రసక్తే లేదన్నారు. ఎంతటి కష్టం ఎదరైనా చిరంజీవి యువత, జనసేన సైనికులు కలిసికట్టుగా జనసేన పార్టీకి పని చేస్తామని ఖరాఖండిగా చెప్పారు. చిరంజీవి యువత, జనసైనికులు అందరి తరుపున నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పెద్దాయన రవన్నని రానున్న రోజుల్లో ఉన్నత స్థితిలో చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కందుకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంతో పాటు ఇతర గ్రామాల్లో అర్థరాత్రి 12గంటలకు భాణసంచాలు కాలుస్తూ నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో యువకులు నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, విశ్వనాథపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు గొర్రెపాటి సాంబయ్య, రాజారపు మాలకొండయ్య, సోంపల్లి మనోహర్, అడపా రంగయ్య, తోపూరి రమేష్, కూరపాటి శ్రీనివాసులు, ముత్తులూరి సుధాకర్, చిరూమిళ్ల బ్రహ్మయ్య, నాయకులు, కార్యకర్తలు, కందుకూరు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దపవనిలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల కలయిక



**ఉదయగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరిలో 1992 సంవత్సరంలో ఉదయగిరి అల్తూరి రాంరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం సాయంత్రం స్థానిక నార్త్ స్కూల్‌లో గెట్ టు గెదర్ నిర్వహించారు. తమతో పాటు చదువుకున్న తమ స్నేహితురాలు సురేష్ విదేశాలకు వెళ్తున్న సందర్భంగా స్నేహితులందరిని చూడాలన్న ఆమె కోరిక మేరకు చిన్ననాటి మిత్రులందరూ అందుబాటులో ఉన్న వారితో పాటు సుదూర ప్రంతాల మంచి సైతం మిత్రులు తరలివచ్చారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు. విదేశాలకు క్షేమంగా వెళ్లాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మిత్రులు స్నేహాశీస్సులు అందజేశారు.

## బోగోలు లో నూతన సంవత్సర వేడుకలు

**బిట్రగుంట జనవరి 1 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు మంగళవారం అర్ధరాత్రి దాటాక నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చారు నూతన సంవత్సరం పురస్కరించుకొని హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు సంబంధించి ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**వెంకటాచలం,జనవరి 1,ప్రభాతవార్త:** వెంకటచాలం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో న్యూ ఇయర్ వేడుకలు యువత ఘనంగా నిర్వహించారు.కేక్లు కట్ చేసుకోని స్వీట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.మండలం లోను నిరిగుంటపాళెం గ్రామానికి చెందిన నీటి సంఘ అధ్యక్షులు,బాజెపా మండల అధ్యక్షులు కుంచె శ్రీనివాసుల యాదవ్ ఇంటి వద్ద అధిక సంఖ్యలో నాయకులు చేరుకొని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి కుంచాను శాలువాలతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## చేనేతల కల.. నెరవేరిన వేళ - పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధుల మంజూరు - ఎంపీ వేమిరెడ్డి కృషితో చేనేతలకు లబ్ధి




**నెల్లూరు రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం రోజు పాటూరు చేనేతలకు తీపి కబురు అందింది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో కోవూరు నియోజకవర్గం పాటూరు గుమళ్లదిబ్బలో చేనేత క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అందుకు సంబంధించి రూ. 76.32 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో స్థానికంగా ఉన్న 175 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. తొలి విడతగా దాదాపు 28 లక్షలు మంజూరు చేసింది. కోవూరు నియోజకవర్గంలో ఉన్న పాటూరులో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్‌సిడిపి)లో భాగంగా ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల నవంబర్ 26న ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించారు. పాటూరులో క్లస్టర్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కేంద్రమంత్రికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ కమీషనర్.. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్‌హెచ్‌డిపి) కింద ఐదు కొత్త స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను (ఎస్‌సిడిపి) చేనేత అభివృద్ధి కమిషనర్‌కు సమర్పించారని, అందులో పాటూరు కూడా ఒకటని తెలియజేశారు. పాటూరులో గ్రామంలో అనేక కుటుంబాలు పూర్తిగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (శీదిదీశి) అంచనా వ్యయం రూ.76.32 లక్షలని నాడు ఎంపీ వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. పాటూరు స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్‌సిడిపి) ప్రతిపాదనలు అంగీకరించి నిధుల మంజూరుకు సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పాటూరు గుమళ్ల దిబ్బ మినీ క్లస్టర్ ఏర్పాటును నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. దాంతో పాటూరు గుమళ్లదిబ్బ గ్రామాలకు చెందిన చేనేత కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నామని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషితో పాటూరు మినీ క్లస్టర్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. క్లస్టర్ ఏర్పాటుతో స్థానికంగా ఉండే చేనేతలకు ఎంతో మేలు జరుగుతుంది. క్లస్టర్ పరిధిలో ఉన్న చేనేతలకు మగ్గం సామాగ్రి అందించడంతో పాటు వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అలాగే మగ్గం వర్క్‌లో అధునాతన విధానాలు సమకూరుస్తారు. మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న డిజైన్లపై తగిన శిక్షణ అందించి వారికి నేర్పిస్తారు. ఎవరైనా చేనేత వ్యక్తిగతంగా సొంత స్థలం ఉండి రూమ్ ఏర్పాటు చేయాలని భావిస్తే అందుకు తగ్గ నిధులు సమకూరుస్తారు. వారి ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి విలువ ఉండేలా కృషి చేస్తారు. చేనేతలను అన్ని విధాలా ఆదుకునేందుకు, వారికి అండగా తగిన ప్రోత్సాహం అందిస్తారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కందుకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణం పామూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా విచ్చేసి గజమాలలు ధరింపచేసి పూల బొకేలతో దుశ్శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు పట్టణంలోని అన్ని గ్రామాల, వార్డుల ప్రజలు స్వచ్ఛందంగా హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులైన జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచ్‌లు, పార్టీ వివిద భాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా వెల్లువెత్తారు. ముందుగా బుర్రా మధుసూదన్‌యాదవ్ భారీ కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విడతల వారీగా అన్ని గ్రామాల నుంచి వచ్చిన వైసీపీ నాయకులను పేరుపేరున పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విచ్చేసిన వేలాది మంది అభిమానులకు ప్రేమ విందు ఏర్పాటు చేసి సమృద్ధిగా అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోకల కొండయ్య, రావుల కొల్లు బ్రహ్మానందం, ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, షేక్ రఫీ, కందిరాజు సాంబశివరాజు, చీమల వెంకటరాజా, ఈదర రమేష్, రేణమాల అయ్యన్న, బిల్లా రమణయ్య, నన్నం పోతురాజు, కాపులూరి కృష్ణ, నోటి వెంకటేశ్వరరెడ్డి, చింతలపూడి రవీంద్ర, కట్టా హనుమంతరావు, గేరా మనోహర్, తానికొండ శ్రీను, పాశం కొండయ్య, ఉప్పుటూరి నాగేశ్వరరావు, వల్లూరి కోటేశ్వరరావు యరమాల నాగభూషణం, అప్పన బోయిన రాజేష్, నగళ్ళ నారయ్య, ఉలవపాడుజడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, లింగసముద్రం ఎంపీటీసీ పెన్నా కృష్ణయ్య, వలేటివారిపాలెం ఎంపీపీ పొనుగోటి మౌనిక, గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, ఉలవపాడు ఎంపీపీ వాయల మస్తానమ్మ, వైస్ ఎంపీపీ షేక్ ఫజిల్, కాకు వెంకటస్వామి, చెరుకూరి బ్రహ్మయ్య, గౌడుపేరు ఆనందరావు, వెలిచర్ల ధనకోటి గాజుల కిషోర్, దగ్గుమాటి కోటయ్య, షేక్ రహీం, తలపనేని గోపి, వెంకటరామిరెడ్డి, దేవరకొండ ఆదిలక్ష్మీ తన్నీరు ధరణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎమ్మార్వో



వలేటివారిపాలెం జనవరి 1, ప్రభాతవార్త : వలేటివారిపాలెం మండల తహసిల్దార్ అబ్దుల్ హామీద్,ఎస్సై ఎం నాయడు, ఎమ్మార్వో కార్యాలయ ఆపరేటర్ శివతోపాటు పలువురు సిబ్బంది బుధవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఉజ్వల భవిష్యత్‌ను తహసిల్దార్ ఆకాంక్షించారు.మరిన్ని పదవులును అధిరోహించాలని కోరారు.

## కందుకూరు తరలివెళ్లిన వైసీపీ నేతలు




**వలేటివారిపాలెం జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలో 2025 జనవరి నూతన సంవత్సర శుభాకాంక్షలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సర స్మృతులను గుర్తుచేసుకుంటూ 2025 జనవరి నూతన సంవత్సరానికి స్వాగతించారు. ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసి ఇష్టదైవాలకు ప్రార్దనలు చేశారు.అనంతరం ఒకరునొకరు కరచాలనం చేసుకుంటూ హేపీ న్యూ ఈయర్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఉద్యోగులు తమ పై అధికారులును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.బుర్రాను కలిసిన వైసీపీ కార్యకర్తలు మండలంలోని అయ్యవారిపల్లె సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, (బుజ్జి),మాజీ సర్పంచ్ పెగడా వెంకటేశ్వర్లు, రోళ్లపాడు వైసీపీ సీనియర్ నేత నాగిరెడ్డి శివరామిరెడ్డి, బచ్చు శ్రీనివాసులు సీనియర్ వైసీపీ నేత రిటైర్డ్ వీఆర్వోల సంఘం గౌరవాధ్యక్షుడు కాకు వెంకటస్వామి,బండివారిపాలెం నుంచి యాదవ సంఘనేత సిహెచ్ రాధాకృష్ణ తదితరులు కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ కనిగిరి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కందుకూరు తరలివెళ్లిన టీడీపీ కార్యకర్తలు

**వలేటివారిపాలెం జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలో 2025 జనవరి నూతన సంవత్సర శుభాకాంక్షలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సర స్మృతులను గుర్తుచేసుకుంటూ 2025 జనవరి నూతన సంవత్సరానికి స్వాగతించారు. ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసి ఇష్టదైవాలకు ప్రార్దనలు చేశారు.అనంతరం ఒకరునొకరు కరచాలనం చేసుకుంటూ హేపీ న్యూ ఈయర్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఉద్యోగులు తమ పై అధికారులును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేని కలిసిన చలంచర్ల సోదరులు:మండలంలోని నలదలపూరు హైస్కూలు ఉపాధ్యాయులు చలంచర్ల సోదరులు చలంచర్ల సుబ్బారావు,చలంచర్ల రమణమూర్తి,బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధినేత మరియు రిటైర్డ్ డీఈ మాచిరాజు మురళీలు,కాపునాడు నేత గోకరాజు మాలకొండయ్య చు ండి నుంచి మోడల్ స్కూలు మాజీ చైర్మన్ చెరువుపల్లి సాంబశివరావు అదేవిధంగా పోకూరు నుంచి తెదేపా నేతలు లక్ష్మినరసింహం,సోమినేని తిరుమలరావు తదితరులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి బొకే అందచేశారు.శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## ఆంధ్ర రాష్ట్రానికి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపిదే అధికారం వైసిపి మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా అదే అధికార పీఠాన్ని దక్కించుకుంటుందని వైకాపా మండల కన్వీనర్ మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపూడి గ్రామంలోని ఫామ్ హౌస్ నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్బంగా మెట్ట విష్ణు వర్ధ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి మభ్యపెడుతుందన్నారు. ప్రతి నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో సైనికులాగా పనిచేసే మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని వచ్చేవరకు రాత్రి పగళ్ళు కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు. వైసీపీ నాయకులు కార్యకర్తలకు ఏమని ఇబ్బందులు వస్తే వెంటనే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ దగ్గరకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గండవరం సుగుణ, మండల వైస్ ప్రెసిడెంట్ పోలిరెడ్డి చిన్నపరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, జమీలు గండవరం సూరి, అగ్ని ఈదురు శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి బందెల వెంకట సుబ్బయ్య, సర్పంచులు ప్రతాప్, దువ్వూరు హారిక, దువ్వూరు కోదండరామిరెడ్డి, కట్టా సుబ్రహ్మణ్యం, చింతల రమణయ్య, రాగల శ్రీకాంత్, బషీరు, ఎంపీటీసీ నవీన్, భాష కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## తాటిపర్తి గ్రామంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే



**పొదలకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాటిపర్తి గ్రామం నందు వైద్యాధికారి డా. నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ 6 బృందాలుగా ఏర్పడి ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. అనంతరం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో నీటి నిల్వలను గుర్తించి అబేట్ ద్రావణం పిచికారి చేసారు. వైద్యాధికారి వాటిలో పెరుగు దోమల గురించి, సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్. ఆంజనేయ వర్మ, ఎంపిహెచ్ఇఒ టి. రవికుమార్, హెల్త్ సూపర్వైజర్ కె. శ్రీనివాసులు, ఎం. నరసమ్మ, ఆరోగ్య సహాయకులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ తేది పిజి సెంటర్‌నందు జాబ్‌మేళా

**కావలిరూరల్, జనవరి01 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ మరియు సిడాప్ సంయుక్తంగా ఈనెల 3వ తేదీన విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పిజి సెంటర్‌నందు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపియస్‌యస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూం, జిల్లా ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పిజి సెంటర్ ప్రిన్సిపాల్ టి.వీరారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ జాబ్‌మేళానందు మెడ్‌ప్లస్, యాక్ట్‌ఫైబర్‌నెట్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరని తెలియ చేశారు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగ పర్చు కోవా లని తెలియచేశారు. జిల్లాలో ఉన్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఎనీడిగ్రీ, ఐటిఐ, బి, డి, ఎం ఫార్మసి చదివిన నిరుద్యోగ యువత అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొని యువతీ యువకులు ఆధార్‌కార్డ్ జెరాక్స్, బయోడేటా, రెస్యూమ్ తీసుకురావాలని తెలియచేశారు. మరిన్ని వివరము లకు 6301543185, 9988853335 సెల్‌నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## నూతన ఆంగ్ల సంవత్సరంలో కోనకు పోటేత్తిన భక్తులు





**పెంచలకోన(రాపూరు), జనవరి1ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బుదవారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. మంగళవారం రాత్రే కోనకు చేరుకున్న భక్తులు తెల్ల వారుజామునే స్నానాలు చేసి శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు రావడంతో వారికి త్వరితగతిన దర్శనం కలిగేందుకు వీలుగా ఆలయ అధికారులు అంత్రాలయ దర్శనం రద్దు చేశారు. దీంతో భక్తులు తోందరగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30కి స్వామి వారి కళ్యాణోత్సవం ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కోనకు వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు, తాగునీరు, బోజన సౌకర్యాలను కల్పించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సినీయన్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, ఇనస్పెక్టర్ నరసింహా, తదితరలు ఏర్పాట్లు పరిశీలించగా ,స్వామి వారి పూజా, ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ఎస్సీ వర్గీకరణకు మాదిగ ఉప కులాలు వినతి పత్రాలు

**రాపూరు, జనవరి1ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ నిమిత్తం రాష్ట ప్రభుత్వ నియమించిన ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఈ నెల 4వ తేది జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయనకు వినతిపత్రాలు ఆందజేయనున్నట్లు ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ తెలిపారు. మాదిగ ఉప కులాల జానాభా దామాషా ప్రకారం వారికి రావాల్సి న వాటాపై వినతి పత్రాలు సమర్పించాలిని, ఆదే విధంగా సమాజంలో ఎస్సీ వర్గీకరణ జరగాలని కోరుకునే అన్ని పార్టీలలోని మేధావులు, వివిధ సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలు వినతి పత్రలు సమర్పించాలని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణతో 59 కులాలకు సమాన హక్కులు, అవకాశాలు వస్తాయని, మాదిగల జనాబా దామాషా ప్రకారమే మాదిగల వాటా మదిగలకు వస్తుందన్నారు. తమకు తమ వాటా కావాలని, ఇంకోకరి వాటా వద్దని అన్నారు. తమ వాటా ఇంకోకరికి పోయేందుకు తాము ఒప్పుకోమని ఆయన తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, జనవరి 1 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్ పై బుధవారం చోటుచేసుకుంది. మృతునికి సుమారు 50 ఏళ్ల వయసు ఉంటుందని, మృతుడు బ్లూ కలర్ జెర్సీ, బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న రైల్వే ఎస్సై జి. హరిచందన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## ద్విచక్రవాహనం బోల్తా- ఒకరు మృతి



**సీతారామపురం జనవరి 1 ప్రభాతవార్త :** సీతారామపురం మండలం నారాయణం పేట గ్రామ శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి మన్నెం ఓబులేసు (60) మృతి చెందాడు. మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. వాహనదారులు సీతారామపురం పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం రైతులు సహకరించాలి




**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** పాడి పశువుల్లో గొంతు వాపు వ్యాధి నివారణకు ప్రస్తుతం కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలో వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని, వీటిని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు సోకకముందే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు మండలంలో 7300 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు 5493 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరు మండలానికి సంబంధించి 10 వేల పశువులకు గానూ ఇప్పటివరకు 5848 పశువులకు ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సకాలంలో చికిత్స అందించడం ద్వారా ఇతర పశువులకు ఈ వ్యాధి సోకకుండా చూడవచ్చన్నారు.

## కానరాని నూతన సంవత్సర వేడుకలు



కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో ఏడు రోజుల పాటు సంతాప దినాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం విధితమే.. ఈ మేరకు బుధవారం సంతాప దినాలు అమలులో ఉండడంతో కోవూరు తాలూకా కార్యాలయంలోని అన్ని ప్రధాన కార్యాలయాలు సందడి వాతావరణం లేకుండా బోసిపోయాయి. వాస్తవంగా ఈ నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు, ఉద్యోగులతో హడావుడి వాతావరణం కనిపించే. అయితే సంతాప దినాల కారణంగా మండల స్థాయి అధికారులు కూడా ఈ వేడుకలకు దూరంగా ఉండడం గమనార్హం.

## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం బుధవారం నూతన సంవత్సర సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రధాన చర్చిలు, విద్యుత్తు దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. కోవూరులోని ప్రధాన చర్చి అయిన శారాబిలాక్ సెంటినరీ మెమోరియల్ చర్చిలో సంఘకాపరి చర్చి పాస్టర్ డి. రాజేష్, ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. నూత సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో పేదలకు కానుకల్ని అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు అందర్నీ అలరింపచేశాయి. చైర్మన్ రత్నానందరావు , కార్యదర్శి మోహన్ , కోశాధికారి కుమార్, చర్చి సభ్యులు ఉన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆలయంలో ప్రధాన రుత్వికులు ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న పెట్రోల్ బంక్ పనులు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో పడుగుపాడు సహకార పరపతి సంఘం స్థలంలో చేపడుతున్న నూతన పెట్రోల్ బంక్ పనులు జోరుగా సాగుతున్నాయి. బుధవారం సైతం పెట్రోల్ , డీజిల్‌కు సంబంధించిన ట్యాంకులను భూమిలో ఏర్పాటు చేసేలా సంబంధిత పనులు పొందిన కాంట్రాక్టర్లు చర్యలు చేపట్టారు. ఒకవైపు పెట్రోల్ బంక్ స్థలంలో బోరు వేసే కార్యక్రమం కూడా చురుకుగా సాగుతుంది. ఈ పనులను బుధవారం సొసైటీ సీఈవో కొండూరు గోవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం పనులు సాగాలని ఈ సందర్భంగా ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు.

## మూడు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కోవూరు జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు లోని 132 కెవి. ఎన్ టి ఎస్ నందు పాంథర్ కండక్టర్. మారుస్తున్న దృష్ట్యా. ఈనెల 2 ,3 మరియు 4. తేదీలలో. కోవూరు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో డి ఈ మధుసూదన్ రెడ్డి బుధవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చేపట్టనున్న మరమ్మత్తుల పనులు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయా వేళల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని అయితే వ్యవసాయ వినియోగదారుల కు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉదయం మూడు గంటల నుండి ఎనిమిది గంటల వరకు. మిగిలిన సరఫరా సాయంత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు దీని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ వినియోగదారులు జరిగిన ఈ మార్పును గమనించాలన్నారు

## దైవ దర్శనానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**రాపూరు, జనవరి1ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా పెంచలకోనలోని శ్రీ పెనుశీల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకోని తిరిగి స్వగ్రామానికి వెలుతుండగా రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామం వద్ద జాతియ రహదారి 565పై జరిగింది. ఇందుకు సంబందించి రాపూరు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, వెలికిల్లు గ్రామానికి చెందిన చెలికం శ్రీనివాసుల రెడ్డి (37), తన స్నేహితుడు పోట్ల శివతో కలసి నూతన సంవత్సరం సందర్భంగా రాపూరు మండలంలోని, పెంచలకోనకు వెళ్లి అక్కడ స్వామి వారిని దర్శించుకోని తిరిగి తన స్వగ్రామానికి వెలుతుండగా బుదవారం తెల్లవారుజామునసిద్దవరం గ్రామ సమీపంలో రోడ్డుపై అడ్డంగా పడుకోని వున్న అవులను బైక్ ఢీ కోనడంతో బైక్ ఆదుపుతప్పి కింద పడిపో వడంతో, బైక్ వెనుక కూర్చోని వున్న శ్రీనివాసుల రెడ్డి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ తోలుతున్న పోట్ల శివకు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలి ంచారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాపూరు ఎఎస్ఐ వెంకటేశ్వర రావు తెలిపారు.

## పాడి రైతులకు రైస్ కుక్కర్లు అందజేత



**ఇందుకూరుపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం నిడముసల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మంగళపూడి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు పల్లిపాడు, నాగరాజుతోపు , నిడుముసలి, రాజు కాలనీ రైతులు ఈ డిపోకు తెచ్చి నాణ్యమైన పాలు అందించిన రైతులకు రైస్ కుక్కర్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరీ నెంబర్స్ చుండూరి రఘురాంరెడ్డి, నాగులపాటి రమేష్, రెడ్మాంగులూరి కమలాకర్‌రెడ్డి ముఖ్య అతిధులుగా టీడీపీ సీనియర్ నాయకులు చిరమణ సుధాకర్‌రెడ్డి, మంగళపూరి రామిరెడ్డి, విడవలూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి



**వింజమూరు, జనవరి1, ప్రభాతవార్త:** పేదలకు సేవ చేయడంలోనే అసలైన సంతృప్తి కలుగుతుందని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలోని జైభీం నగర్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని చలి తీవ్రతను తట్టుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. పేదలు చలిలో బాధపడకుండా ఉండేందుకు కాలనీలోని సుమారు 70మందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్నదాన్లో ప్రతి ఏడాది వైద్యపరంగా ఉచిత వైద్య శిబిరాలు , మందుల పంపిణీ, పేదలకు ఆర్థికసాయం ఇలా ఎన్నో కార్యక్రమాలను చేస్తూ ఈప్రాంత ప్రజల మన్ననలను పొందుతున్నానన్నారు. అనంతరం ఎడిపిఎస్ నాయకులు గుజ్జు చెన్నయ్యను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అంబేద్కర్ సిద్ధాంతాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్ళి చైతన్య పరుస్తున్న చెన్నయ్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మాశిలామణి కుమార్తె కె.ఎం.ప్రీతిక, స్థానిక కాలనీవాసులు మాచర్ల, పెద్దేటి చెన్నయ్య, ఎన్.బాలయ్య, నర్సింహులు, పెంచలరావ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, జనవరి1, ప్రభాతవార్త:** కొత్త ఆశలు సరికొత్త ఆకాంక్షలతో ఏడాది పాటు తమతో గడపడానికి విచ్చేసిన నూతన సంవత్సరం ఆనందోత్సాహాల మధ్య యువత నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. పట్టణంలో పెద్ద ఎత్తున నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనేకమంది ఉన్నతాధికారు ్లలను, వైద్యులను , ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈనూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త ఆరంభానికి నాందిగా నిలవాలని , అందరి కలలు నెరవేరాలని , లక్ష్యాలను చేరుకోవాలని నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ డిఎంఅం డ్హె చ్ఒ డాక్టర్ మాశిలామణి నివాసంలో భారీ కేక్‌ను కట్‌చేసి వచ్చే అతిథులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నిర్మల, ప్రశాంత్, ప్రీతిక తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సప్దర్ హష్మి 35 వ వర్ధంతి



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులో సీతాపోలయ్య కళాభవనం లో సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రజానా ట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య మాట్లడుతూ హష్మిగారు బహు ముఖ కళాకారుడు కార్మికుల హక్కులకొరకు 1989 లో హల్లాభోల్ నాటకం ప్రదర్శన చేస్తున్నప్పుడు కాంగ్రెస్ రౌడీమూకలు దాడి చేసి హత్య చేశారని తెలిపారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. సీనియర్ నాయకులు విజయకుమార్ మాట్లాడుతూ నటుడు, దర్శకుడు, నృత్య కళాకారుడు రచయిత అయిన హష్మి హత్య భావప్రకటనా స్వేశ్చకు భంగం కలిగించే చర్య అని ఆనాడు అనేక మంది మేధావులు, కవులు, కళాకారులూ ఖండించారని తెలిపారు. కళకళకోసంకాదు కళ ప్రజలకోసం అని నమ్మి నేటి మతోన్మాద, కులోన్మదంపై వీది నాటకం ఆయుధంగా మలిచిన ఘనత హష్మిదేనని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిటి అధ్యక్షులు బొమ్మ శ్రీధర్, జె. కన్నయ్య, బాబు, విజయ్, సుబ్బబరావు, బుజ్జియ్య, ఛాన్ బాషా, పాతిమ, సురేష్, కాలేష, గోవర్ధన్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కళ వచ్చేసిందోచ్



**బిట్రగుంట జనవరి1 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో సంక్రాంతి కళ గంగిరెద్దుల రాకతో వచ్చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా భోగి సంక్రాంతి పర్వదినాల సమయాల్లో గంగిరెద్దులు గొబ్బెమ్మలు వంటి కళాకారులు కనపడుతుంటారు. అయితే కాలానుగుణంగా వీటికి ఆదరణ కోల్పోయిన కొన్నిచోట్ల వీరి రాక వల్ల సంక్రాంతి పర్వదినాల్లో వీటిని గుర్తు చేసుకుని సంబరపడుతూ ఉంటారు. బోగోలు రాజా వీధిలోని డాక్టర్ ఆనంద్ సాగర్ ఇంటి వద్ద బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా గంగిరెద్దులు నాట్యం చేయడంతో చుట్టుపక్కల వారందరికీ ఆసక్తికరంగా చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు.

## మంత్రి ఆనంకి స్వీట్ తినిపించిన నరేష్‌నాయుడు



**సంగం జనవరి 1 ప్రభాతవార్త :** దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జెండాదిబ్బ టిడిపినాయకులు కంచర్ల నరేష్‌నాయుడు పాలకోవ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మంత్రి నాయకులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు మాదవ్‌రావు, మైనార్టీనాయకులు షేక్.షపి, గౌస్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియచేసిన ఎంఎస్ గౌడ్



**కావలిరూరల్, జనవరి1 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని కావలిరూరల్ మండలం తుమ్మలపెంట గ్రామ పంచాయితి టిడిపి ప్రధాన కార్యదర్శి, జిల్లా గౌడ సంఘం యువత అధ్యక్షులు ఎంఎస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే దగుమాటిని కలిసి పూలబొకే అందచేసి, దుశ్శాలు వాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ గౌడ్ మాట్లాడారు. కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అనతి కాలంలోనే కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధిచేయడం జరుగుతుందని అందులోభాగంగా ఎప్పటినుంచో పట్టించుకోనటువంటి తుమ్మలపెంటరోడ్డు ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభానికి సిద్దంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మోర్ల మధుసూధన్‌రావు, జంపాని తిరుపతిరావు, మోర్ల అశోక్, మోర్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు






**కందుకూరు, జనవరి 1, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం 2025 నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్కభంగా స్వర్ణ స్వయం కృషి మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయం నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు అభిమానులతో జనసంద్రంగా మారింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2025 నూతన సంవత్సర వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగా పని చేసి కందుకూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నూతన సంవత్సర సందర్భంగా కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్ మండల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర పార్లమెంటు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల రుణం మరువలేనిది



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని వారి రెక్కల కష్టంతోనే తనకు నుడా చైర్మన్ పదవి వరించిందని నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలకు కోటంరెడ్డి దూరంగా ఉన్నప్పటికి ఆయన నివాసానికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఆయనను గజమాలతో సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అందరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. అనంతరం కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రాజకీయాల్లో రాణించడానికి కార్యకర్తల అభిమానమే కారణమన్నారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. నుడా ప్రతిష్ఠ పెరిగేలా మంత్రి నారాయణ సహకారంతో పని చేస్తానని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలవాలని సూచించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వరికుంటపాడు, జనవరి 1, ప్రభాతవార్త : మండలంలో నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు, జెడ్పిటిసి సభ్యులు రాంపెళ్ల నాగేంద్ర లను మండలంలోని వివిధ గ్రామాల నేతలు కలిసి పూష్ప గుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకును కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజానికానికి మంచి జరగాలని నేతలు ఆకాక్షించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్‌చార్జీ నాదెండ్ల రాజేంద్ర, మండల బిసి సెల్ అధ్యక్షుడు మానం కొండలరావు మాజీ ఎంపిటిసి నందిపాటి ఆరోన్, నేతలు తెల్లగొర్ల వెంకటయ్య, గుర్రం గోపి, మాధవ్, ఆరికొండ వెంకటరత్నం, లాభాన్, సుకుమార్, పత్తి రవికుమార్, కొమ్మలపాటి జనార్ధన్, పిడుగుబాలచంద్ర, దొడ్ల మౌలాలి, హజరతయ్య, నూల కాశి, రసూల్, సుంకె చిరంజివి, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన వైసిపి నాయకులు

ఆత్మకూరు, జనవరి1, ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ సి. గంగాప్రసాద్‌ను బుధవారం ఆత్మకూరు వైసిపినాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్‌చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటివినయ్‌కుమార్‌రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ఇంట నూతన సంవత్సర సంబరాలు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ఇంట నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. చైంపర్సన్ దంపతులకు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మున్సిఫల్ సిబ్బంది వారికి శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెంకి సంబందించిన పలువురు చైర్‌పర్సన్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారు కూడా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరికి కేకును పంచిపెట్టారు.

## మేకపాటి కి శుభాకాంక్షలు తెలపిన వైసిపి నేతలు




వరికుంటపాడు, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ వరికుంటపాడు మండల నేతలతో కలిసి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో యువ నాయకులు ముల్లంగి శ్రీధర్, అనంతయ్య, అంబటి రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసి సత్కరించిన పోలీసు అధికారులు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి నివాసానికి కావలి డీఎస్పీ పి. శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు బుధవారం వెళ్లారు. నూతన సంవత్సర కేకును ఎమ్మెల్యే దగుమాటిచేత కట్ చేయించారు. ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కావలి డీఎస్పీ పి. శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ముగ్గురమ్మల గ్రామోత్సవం...



అల్లూరు, జనవరి 1ప్రభాతవార్త: అల్లూరు గ్రామదేవతలైన శ్రీ గంగమ్మ శ్రీ కలుగోళమ్మ శ్రీ పోలేరమ్మ అమ్మవార్లకు ఊరు గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి నుండి నిర్వహించిన గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు ముగ్గురు అమ్మవార్లకు విశేష పూలలంకరణ విద్యుత్ దీపాలంకరణ బాణాసంచా వేడుకలు మంగళ వాయిద్యాలు నడుమ పురాణాల్లో చెప్పిన విధంగా అల్లూరు ఊరు గ్రామంలోకి ఉత్సవానికి గ్రామదేవతల్లో పెద్ద అమ్మవారైనా శ్రీ గంగమ్మ ఉత్సవానికి ముందు బయలుదేరగా తరువాత శ్రీ కలుగోళమ్మ ఉత్సవానికి బయలుదేరి అక్క చెల్లెమ్మలలో చిన్నమ్మ వారైనా పోలేరమ్మను అల్లూరు ఊరు గ్రామంలో జరిగే ఉత్సవానికి రమ్మని అమ్మవార్లు అయిన ఇద్దరు అక్కలు ఆహ్వానించడముతో సంతోషంతో పోలేరమ్మ అమ్మవారు అల్లూరు ఊరు గ్రామోత్సవానికి ఉరుకులు పరుగులు మీద బయలుదేరి నంది బొమ్మ సెంటర్ వద్ద ముగ్గురు దేవత మూర్తులు ఒకరి ముఖం ఒకరు చూసుకోకుండా గ్రామోత్సవానికి బయలుదేరే సన్నివేశాన్ని చూసేందుకు మహిళలు వేల సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు అనంతరం గ్రామదేవతలు ఊరు గ్రామంలో గ్రామోత్సవానికి బయలుదేరి వెళ్లారు గ్రామ పురవీధుల్లో దర్శనం ఇస్తున్న అమ్మవార్లకు భక్తులు నైవేద్యాలు సమర్పించారు ముగ్గురు అమ్మల గ్రామోత్సవములో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో విచ్చేయగా విశేష విద్యుత్ దీపాలంకరణ పూల అలంకరణలతో ఆలయాల ముస్తాబు సాంస్కృతి కార్యక్రమాలు తీన్మార్ బ్యాండ్లు వేషధారణలు బోట్ట బొమ్మలు తప్పెట్లు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి అమ్మవార్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. వేమిరెడ్డి కోటారెడ్డి దర్శించుకున్నారు బుధవారం అర్ధరాత్రి వరకు అమ్మవార్ల గ్రామోత్సవం కొనసాగింది ముందుండి అన్నీ తానై నడిపించిన కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు అమ్మవార్ల గ్రామోత్సవం ఘనంగా జరగడంతో సంతోషం వ్యక్తం చేశారు

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం రావడంతో కోవూరులోని అన్ని ప్రధాన దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. కోవూరు లోని పార్వతీ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయం, వరసిద్ది ఆలయం , కోదండరామస్వామి ఆలయం, షిర్డి సాయిబాబా ఆలయాల్లో నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రాత:కాలమునే స్వామి వార్లకు అభిషేక పూజలను ప్రధాన అర్చకులు ఘనంగా చేపట్టారు. స్థానిక వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోలుదాసు శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్‌స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

**చందనాలంకారంలో గ్రామదేవత:** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరప్పమ్మ బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా చందన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాల్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సుధాకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. భక్తులు పాల్గొన్నారు.

## బీచ్‌లో మునిగిపోతున్న వారిని కాపాడిన మెరైన్ పోలీసులు



**ఇందుకూరుపేట, జనవరి 1, ప్రభాతవార్త** మన రోజు వారి సొసైటీలో వీళ్ళని రియల్ హీరోస్ అనొచ్చు. నెల్లూరు జిల్లా తూపులపాలెం బీచ్, మైపాడు బీచ్ వద్ద అప్పుడప్పుడు సముద్రంలో అజాగ్రత్త వల్ల యాత్రికులు మునిగిపోయిన ఘటనలు జరుగుతూ ఉంటాయి. ఈ క్రమంలోని నిన్న తూపులపాలెం బీచ్ వద్ద, మైపాడు బీచ్ వద్ద ఆరుగురు ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగిపోయినప్పుడు మెరైన్ పోలీసులు అప్రమత్తంగా ఉండి అందులో ఐదుగురిని కాపాడారు. అందులో ఓ వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా చనిపోయారు. ఈ ఘటనలో మెరైన్ పోలీసుల ప్రతిభను కొనియాడాల్సిందే. మునిగిపోయిన ఆరుగురిలో ఐదుగురిని కాపాడటం పట్ల అక్కడ మత్స్యకారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై మెరైన్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరాన పరిధి దాటి లోపలికి వెళ్ళ రాదని సూచించారు. ఈ ఘటనలో అప్రమత్తంగా ఉండి కాపాడిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజలు వీళ్లు రియల్ హీరోస్ అని కొనియాడుతున్నారు.

## అల్లూరు పోలేరమ్మను దర్శించుకున్న ఎంపీ వేమిరెడ్డి





**అల్లూరు, జనవరి 1ప్రభాతవార్త:** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అల్లూరులో వెలిసిన శ్రీ పోలేరమ్మను దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం ఆలయానికి చేరుకున్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి, సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డిఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనం ఇంట నూతన సంవత్సర సంబరాలు



**సంగం జనవరి 1 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో తెలుగుదేశం నాయకులు, వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఇంట నేతలు నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. జెండాదిబ్బ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు నెల్లూరు పెంచలయ్య, తాళ్లూరు కిషోర్, పఠాన్ ఫయాజ్, పువ్వాడి చంద్రశేఖర్, కరేటి హేమకృష్ణ, సయ్యద్ సన్నావుల్లా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు చిత్రపటం బహురించారు. ఈ సందర్బంగా ఆనం ప్రసాద్‌రెడ్డి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామంలో ఆనం అభిమానులు పెద్దఎత్తున ఆయకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు



**వింజమూరు, జనవరి1, ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొత్త ఆశలు, ఆశయాలు , ఆలోచనలతో ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారధ్యంలో మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో సిరిసంపదలు, అభివృద్ధి, సంక్షేమంతో తలతూగాలని ఆకాంక్షించారు. మండలంలోని నాయకులకు, అధికారులకు , ప్రజానీకానికి , జర్నలిస్టు మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, నాయకులు తేళ్ళ వెంకటేశ్వర్లు ,దుద్దుగుంట శ్రీనివాసులు, సానా శివ, బక్కా పోలయ్య, భోగిరెడ్డి హజరత్‌రెడ్డి, భూమిరెడ్డి పెంచలరెడ్డి, చింతనబోయిన సిసింద్రీ, గున్నం శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీలో నూతన సంవత్సరం వేడుకలు



వింజమూరు, జనవరి1, ప్రభాతవార్త: వింజమూరులో శ్రీ సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమి, నవోదయ కోచింగ్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రాజు విద్యార్థులతో కలసి జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంచిపెట్టారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తు వారి అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళిక గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రామయ్య, వెలుగోటి చెంచయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాయుడును సత్కరించిన వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



**కావలిరూరల్, జనవరి1 ప్రభాతవార్త** కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ప్రజావైద్యులు డాక్టర్ యన్. ప్రభాకర్‌నాయుడును బుధవారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్‌బాష ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని పియస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ హాస్పిటల్‌నందు బుధవారం ఆయనకు పూలబొకేను అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల బాద్యులు మాట్లాడారు. డాక్టర్ యన్. ప్రభాకర్‌నాయుడు 86 సంవత్సరాల వయసులోకూడా ఎంతో హుషారుగా ఎల్లపుడూ అందరికి అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా వైద్యసేవలు అందిస్తున్నారని తెలియచేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, మనోధైర్యంతో మరెందరికో వైద్యసేవలందిచాలని తెలియచేశారు. డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడారు. కావలిలో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరంకూడా నన్ను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినందుకు ప్రతిఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. స్వచ్ఛంద సంస్థలవారికి ఎల్లపుడూ నా వైద్య సహాయసహకారాలు అందిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ ఎంవి ప్రసాదరావు, వాయిస్ఆఫ్ ముస్లిం మైనార్టి అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిబాష, లోక్‌సత్తా నాయకులు ఎం. మాల కొండారెడ్డి, న్యాయవాది ఐ. సాయిప్రసాద్, ఎంపిజె రఫి అహ్మద్, టైమ్‌టుహెల్ప్ నందిపాటి రమేష్, ఘంటసాల రామచంద్రయ్య, విజయ్‌భారత్ ట్రస్ట్ వై. కిరణ్‌కుమార్, ప్రభాకర్, దేవరకొండ విజయ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## మండలాధ్యక్షుడు మన్నెపల్లి శ్రీనివాసులకు సన్మానం



బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త నూతన సంవత్సరం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం మంలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులుకి ఎంపిడిఒ శ్రీహరి, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పూలమాల వేసి స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాసులు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో బుచ్చిరెడ్డిపాళెం మండలం పూర్తి స్ధాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యాలయం సిబ్బంది, రేబాల సచివాలయం సిబ్బంది తదితరులున్నారు.